నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
ఎన్టీఆర్ - కృష్ణా
సోమవారం 03 జూన్ 2024 పేజీలు

## రామాలయంలో బిజెపి నాయకుల ప్రత్యేక పూజలు

నందిగామ, జూన్ 2, మేజర్ న్యూస్:దేశ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య అన్నారు. శనివారం వచ్చిన ఎగ్జిట్ పోల్స్



ప్రకారం నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రంలో బిజెపి మరియు మిత్రపక్షాలు అధికారంలోకి రావడం ఖాయమని చెప్పేసి తెలిసిన తర్వాత నందిగామ రామాలయంలో కొబ్బరి కాయలు కొట్టి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ భవిష్యత్తు ఐదు సంవత్సరాలలో చక్కటి ఫలాలు అందించబోతున్నారని తద్వారా ఈ దేశం విశ్వ గురువుగా విలుగొందపోతుందని ఆయన తెలిపారు ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా భారత రాజకీయాల పట్ల ఆసక్తిగా ఉన్న ప్రపంచ దేశాలకి నిన్నటి ఎగ్జిట్ పోల్స్ ద్వారా ప్రధానిగా మోడీ అధికారంలోకి రావడం ఖాయమని తెలిసి భారతదేశంతో తరువాయి 2లో..

### ఎన్నికల ఫలితాల సందర్భంగా లా అండ్ ఆర్డర్ అతిక్రమిస్తే

## చట్టపరమైన చర్యలు తప్పవు

### ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి

పెడన, మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికలు పెడన నియోజకవర్గం లో ప్రశాంతంగా జరిగాయని దానికి సహకరించిన ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు కూడా సహకరించి ప్రశాంత వాతావరణము లో కౌంటింగ్ జరిగే విధంగా ఉండాలని కృష్ణాజిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి అన్నారు. ఈ మేరకు ఆయన పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద పాత్రికేయులతో మాట్లాడారు



. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న నేపథ్యంలో పట్టణమంతా 144 సెక్షన్ అమలు ఉన్నదని జిల్లా కలెక్టర్ సూచనలు మరియు ఆదేశాల మేరకు ఎన్నికలకు ప్రజలు ఎలా సహకరించారో ఎన్నికల ఫలితాలు రోజు కూడా అలాగే ప్రశాంతమైన వాతావరణం నియోజవర్గంలో ఉండాలని నియోజకవర్గ ప్రజలను కోరారు. లేనిచో ఏమైనా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించడం తప్పదని తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పి, బందరు రూరల్ సీఐ, పెడన ఎస్సై ,పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఓట్ల లెక్కింపునకు సర్వంసన్నద్ధం

**-ఓట్ల లెక్కింపునకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు**
**-కచ్చితత్వంతో త్వరితగతిన ఫలితాల వెల్లడికి ప్రత్యేక ఏర్పాట్లు**
**-సాయంత్రం అయిదారు గంటలకల్లా ప్రక్రియను పూర్తిచేసేలా ప్రణాళిక**
**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు**

విజయవాడ జూన్2,సూర్య బ్యూరో చీఫ్: అధికారుల సమన్వయం, మీడియా సహకారంతో జిల్లాలో పోలింగ్ ప్రక్రియను విజయవంతం చేసినట్లే చివరి కీలక ఘట్టమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో పూర్తిచేసేందుకు పూర్తిస్థాయి ఏర్పాట్లతో సర్వసన్నద్ధంగా ఉన్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు.ఆదివారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డిల్లీరావు.. జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, డీఆర్వో వి.శ్రీనివాసరావుతో కలిసి ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం, జూపూడిలోని నోవా కళాశాలలో తిరువూరు, విజయవాడ పశ్చిమ, విజయవాడ సెంట్రల్, నందిగామ నియోజకవర్గాలకు.. నిమ్రా కళాశాలలో విజయవాడ తూర్పు, మైలవరం, జగ్గయ్యపేట నియోజకవర్గాలకు కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈవీఎం కౌంటింగ్, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్‌కు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశామన్నారు. ఈవీఎం కౌంటింగ్ (పార్లమెంటరీ నియోజకవర్గం)కు ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్‌కు 14 చొప్పున మొత్తం 98 టేబుళ్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇదే విధంగా అసెంబ్లీ నియోజకవర్గాల ఈవీఎం కౌంటింగ్‌కు టేబుళ్లు ఏర్పాటు చేశామన్నారు. పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి 17,596 పోస్టల్ బ్యాలెట్లతో పాటు ఇప్పటివరకు 153 ఈటీపీబీఎస్ ఓట్లు వచ్చినట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపునకు ప్రత్యేకంగా 14 టేబుళ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటి లెక్కింపును రెండు రౌండ్లలో పూర్తిచేసేందుకు సన్నద్ధంగా ఉన్నామని.. ఒక్కో రౌండ్‌కు దాదాపు 3 గంటల సమయం పడుతుందన్నారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు. కౌంటింగ్ సూపర్‌వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు కచ్చితమైన ప్రణాళికతో స్క్రూటినీ నిర్వహించి, ఓట్లను లెక్కించేందుకు ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. కచ్చితమైన ప్రణాళికతో మొత్తం ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఫారం-21సీ డిక్లరేషన్ వంటి వాటితో సహా సాయంత్రం 5 లేదా 6 గంటలకు పూర్తిచేసేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.

పార్కింగ్‌తో పాటు పటిష్ట భద్రతా ఏర్పాట్లు:

కౌంటింగ్ కేంద్రాలకు అధికారులు, సిబ్బందిని ఉదయం ఆరు గంటలకల్లా చేర్చేందుకు ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంతో పాటు కేతనకొండ,



కొండపల్లి, ఇబ్రహీంపట్నం సర్కిల్ ప్రాంతాల నుంచి ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పార్కింగ్‌కు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా నోవా, నిమ్రా కళాశాలలతో పాటు జాతీయ రహదారి పాయింట్ వద్ద పార్కింగ్‌కు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆర్వోలు, అబ్జర్వర్లు, ఈటీపీబీఎస్ ఓటీపీ వచ్చే ఫోన్లకు మాత్రమే కౌంటింగ్ హాల్‌లోకి అనుమతి ఉంటుందన్నారు. అభ్యర్థులు, ఎలక్షన్ ఏజెంట్లు, మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ఎంట్రీ పాయింట్ ఉంటుందని.. వీరి మొబైళ్ల ఫోన్లకు మీడియా సెంటర్ వరకు అనుమతి ఉంటుందన్నారు. కౌంటింగ్ స్టాఫ్, కౌంటింగ్ ఏజెంట్లు తదితరుల మొబైళ్లకు అనుమతి లేనందున వారి ఫోన్లను భద్రపరిచేందుకు ప్రత్యేకంగా కలెక్షన్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. అల్పాహారం, మధ్యాహ్న తరువాయి 2లో..

## ఓట్ల లెక్కింపునకు పటిష్టమైన ఏర్పాట్లు - జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

ఫోటోరైటప్: 2ఎంటిఎం6,7

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : ఓట్ల లెక్కింపునకు పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదివారం జిల్లా కలెక్టర్లతో సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వివిధ జిల్లాల్లో ఓట్ల లెక్కింపునకు సన్నద్ధతపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ జేసి, రిటర్నింగ్ అధికారులతో కలిసి కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. జిల్లాలో ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు కలెక్టర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరిస్తూ జిల్లాలో మచిలీపట్నం పార్లమెంటు, 7 అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపుకు ఒక్కొక్క నియోజకవర్గానికి 14 కౌంటింగ్ టేబుల్స్ చొప్పున ఏర్పాటు చేశామని అన్నారు. ఓట్ల లెక్కింపు సిబ్బందికి 2వ రాండమైజేషన్ నిర్వహించి ఆయా నియోజకవర్గాలకు ఓట్ల లెక్కింపు విధులు కేటాయించినట్లు తెలిపారు. వీరికి ఇప్పటికే మొదటి విడత శిక్షణ పూర్తి చేసామని, ఆదివారం రెండో విడత శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీరితోపాటు ఆయా పార్టీల అభ్యర్థులు, వారి కౌంటింగ్ ఏజెంట్లకు కూడా ఓట్ల లెక్కింపు ప్రక్రియపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రం కృష్ణా విశ్వ విద్యాలయం వద్ద స్ట్రాంగ్ రూములతో సహా కేంద్ర, రాష్ట్ర బలగాలతో మూడంచెల భద్రత కల్పించినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా శాంతిభద్రతల పరిరక్షణకు సెక్షన్ 144, సెక్షన్ 30 అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపు అనంతరం ఈవీఎంల సీలింగ్, స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచే చర్యలు కూడా తీసుకో వాలని సీఈవో కలెక్టర్లకు సూచించారు. జాయింట్ కలెక్టర్, గన్నవరం అసెంబ్లీ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి గీతాంజలి శర్మ, డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, మచిలీపట్నం, గుడివాడ, పెనమలూరు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ఆర్డీవోలు ఎం. వాణి, పి. పద్మావతి, డి. రాజు, పామర్రు రిటర్నింగ్ అధికారి శ్రీదేవి, అవనిగడ్డ రిటర్నింగ్ అధికారి బాలసుబ్రమణ్యం, కలెక్టరేట్ ఎన్నికల సమన్వయ అధికారి దుర్గా కిషోర్ పాల్గొన్నారు.






## అందరికీ అందుబాటులో అత్యాధునిక వైద్యం

**-హైరిస్క్ ప్రెగ్నెన్సీ చికిత్సలు, పునరుత్పత్తి ఔషధ విభాగాల్లో విప్లవాత్మక ఆవిష్కరణలు**
**-పెరినటాలజీ, రీప్రొడక్టివ్ మెడిసిన్ సీఎంఈలో వక్తలు**
**-ఐఎంఏ, వీవోజీఎస్ సౌజన్యంతో అను మై బేబీ వైద్య సదస్సు**
**-రెండు రోజుల సదస్సులో వివిధ అంశాలపై నిపుణుల ప్రసంగాలు**
**-పలు అంశాలపై వర్క్ షాపుల నిర్వహిస్తున్నారు**




విజయవాడ సిటీ జూన్ 2,మేజర్ న్యూస్ : అత్యాధునిక వైద్య సేవలను ప్రజలందరికీ చేరువ చేయడమే లక్ష్యంగా నిరంతరం తరువాయి 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## ఓట్ల లెక్కింపునకు సర్వంసన్నద్ధం

భోజనం, తాగునీరు, వైద్య శిబిరాలు తదితర ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. హైస్పీడ్ ఇంటర్నెట్, టీవీలు, కంప్యూటర్లు, ప్రింటర్లు తదితరాలతో నిమ్రా, నోవా కళాశాలల్లో మీడియా సెంటర్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఓట్ల లెక్కింపును వేగంతో కచ్చితత్వంతో నిర్వహించి.. రౌండ్ల వారీగా ఫలితాల వెల్లడికి ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశామన్నారు. ఎక్కడా ఎలాంటి గందరగోళానికి తావులేకుండా సూచిక బోర్డుల ఏర్పాట్లు, గుర్తింపు కార్డుల జారీ, అంతరాయం లేని విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

అత్యంత నాణ్యమైన శిక్షణ ఇచ్చాం:

కౌంటింగ్ సూపర్‌వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు తదితరులకు నాణ్యమైన శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. రెండో రౌండ్ శిక్షణ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ సిబ్బంది అనుసంధానానికి ర్యాండమైజేషన్ నిర్వహించడం జరిగిందన్నారు. సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్సెస్ కట్టుదిట్టమైన భద్రత ఉంటుందన్నారు. స్టేట్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్‌తో పాటు సీసీటీవీల నిఘా ఉంటుందని తెలిపారు. ఈవీఎంల్లో నమోదైన ఓట్ల లెక్కింపు సందర్భంగా ఏవైనా సమస్యలు వస్తే తక్షణం సరిదిద్దేందుకు బెల్ ఇంజనీర్స్ అందుబాటులో ఉంటారన్నారు. కౌంటింగ్ ఏజెంట్లు 17సీ–పార్ట్ 1, వైట్ పేపర్స్ తెచ్చుకుంటే సరిపోతుందని.. క్యాలిక్యులేటర్, ప్యాడ్, పెన్స్ వంటివాటిని అధికారులే సమకూర్చనున్నట్లు తెలిపారు. ఎలక్షన్ ఏజెంట్లు, కౌంటింగ్ ఏజెంట్లతో పూర్తి సమన్వయంతో ఓట్ల లెక్కింపు ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయనున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు.

ప్రత్యేక సమన్వయ సమావేశాలతో మంచి ఫలితాలు: జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్

జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్, పీసీ ఈవీఎం కౌంటింగ్ ఉదయం 8 గంటలకు, అసెంబ్లీ నియోజకవర్గాల ఈవీఎం కౌంటింగ్ ఉదయం 8.30 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. కౌంటింగ్ ప్రక్రియపై ఇప్పటికే అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ట్రాఫిక్, భద్రత తదితరాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేసేందుకు పోలీసు ఉన్నతాధికారులు, నోడల్ అధికారులతో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కౌంటింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయిలో ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేసినట్లు జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ వెల్లడించారు.

## బిజెపి నాయకుల ప్రత్యేక పూజలు

స్నేహ సంబంధాల కోసం చేయూతనిచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు పరోపకారమే భారత దేశ లక్ష్యమన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు పులిపాటి లక్ష్మణ్ ఎన్టీఆర్ జిల్లా స్పోక్స్ పర్సన్ కేదార్నాథ్ శర్మ ,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీ కొత్త సాంబశివరావు, నియోజకవర్గం చిరుమామిళ్ళ శ్రీనివాసరావు, విశ్వకర్మ కౌసల్య కన్వీనర్ మునగంటి కామేశ్వరరావు ముఖపాటి నరసింహారావు ,రవి కొండ రామాచారి మైనార్టీ నాయకులు సుభాని ఓబీసీ, వీసం రాఘవ ,శివ నల్లగొండ నరసింహారావు ,,శ్రీకాంత్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ అందుబాటులో అత్యాధునిక వైద్యం

కృషి చేస్తున్నామని అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ గాజుల రమేష్ అన్నారు. పెరినటాలజీ, రీప్రొడక్టివ్ మెడిసిన్ సీఎంఈ ద్వారా, ఆయా విభాగాలకు సంబంధించిన ఆధునిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చక్కటి అవకాశం లభిస్తుందని ఆయన తెలిపారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, విజయవాడ ఆబ్స్టెట్రిక్ అండ్ గైనకాలజికల్ సొసైటీ సౌజన్యంతో అను మై బేబీ వైద్య సదస్సు ముగింపు కార్యక్రమం నగరంలోని హోటల్ మురళీ ఫార్చ్యూన్ లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ ప్రసంగిస్తూ.. అత్యంత క్లిష్టమైన ప్రసూతి కేసులు, పునరుత్పత్తి ఔషధ విభాగంలో అనేక విప్లవాత్మక ఆవిష్కరణలు వెలుగు చూశాయన్నారు. నూతన ఆవిష్కరణల సహాయంతో మెరుగైన ఫలితాలను సాధించవచ్చని తెలిపారు. ఆధునిక ఔషధాల వినియోగం ద్వారా పునరుత్పత్తికి సంబంధించిన అనేక సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయని వెల్లడించారు. అత్యంత క్లిష్టమైన ప్రసూతి కేసులు, పునరుత్పత్తి ఔషధాలకు సంబంధించి వివిధ అంశాలపై ఈ సీఎంఈలో




విస్తృతంగా చర్చించినట్లు డాక్టర్ గాజుల రమేష్ తెలిపారు. రెండు రోజుల సదస్సులో వివిధ అంశాలపై పలువురు నిపుణులు ప్రసంగించారు. ఆయా అంశాలకు సంబంధించిన ఆధునిక విజ్ఞానాన్ని పరస్పరం పంచుకుంటూ, ప్రశ్నోత్తరాల ద్వారా సందేహాలను నివృత్తి చేసుకున్నారు. సదస్సులో భాగంగా పలు కీలక అంశాలపై అను మై బేబీ హాస్పిటల్ నందు వర్క్ షాపులు నిర్వహించారు. ఈ సీఎంఈకి చీఫ్ ప్యాట్రన్లుగా డాక్టర్ గాజుల రమేష్, డాక్టర్ జి. శ్రీదేవి వ్యవహరించగా, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రమోద్ చలసాని, సెక్రటరీ డాక్టర్ శివరాం అక్కినేని, వీవోజీఎస్ ప్రెసిడెంట్ డాక్టర్ వెల్లంకి శ్రీదేవి, సెక్రటరీ డాక్టర్ వెల్లంకి సుజాతలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సైంటిఫిక్ కమిటీ సభ్యులుగా డాక్టర్ తీగల రమేష్, డాక్టర్ కె.ఎన్. శ్వేత, డాక్టర్ కవిత బత్తుల, డాక్టర్ గురు ప్రసాద్ పేరూరి, డాక్టర్ ఎస్. కిరణ్ కుమార్ వ్యవహరించారు. డాక్టర్ కె.వి. రవికుమార్, డాక్టర్ కె. దుర్గా నాగరాజు, డాక్టర్ పి. విశ్వేశ్వరరావు సీఎంఈ ఆర్గనైజింగ్ సెక్రటరీల హోదాలో సదస్సును విజయవంతం చేసేందుకు కృషి చేశారు.

## రౌడీ షీటర్లకు ఏసిపి రవికిరణ్ కౌన్సిలింగ్

నందిగామ, జూన్ 2, మేజర్ న్యూస్: పట్టణంలో పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్లకు ఏసిపి రవి కిరణ్ కౌన్సిలింగ్ ఇచ్చారు.ఎన్నికల రిజల్ట్ వచ్చిన తర్వాత రౌడీ



షీటర్లు అసాంఘిక కార్యక్రమాలలో గొడవల లో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఏసిపి హెచ్చరించారు.ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో సిఐ హనీష్ ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేసే ఉద్యోగులకు ప్రజల మన్ననలు

పామర్రు జూన్ 02 మేజర్ న్యూస్:ఉద్యోగస్తులు అంకిత భావం తో పని చేస్తే ప్రజల, తోటి ఉద్యోగస్తుల మన్ననల తో పాటు ఆత్మ సంతృప్తి కల్గుతుందని పామర్రు మానవత రీజయన్ చైర్మన్ పిఎంఎస్ ప్రసాద్ పేర్కొన్నారు. పామర్రు మానవత జీవిత కాల సభ్యులు అల్లాడ సోమ శేఖర రావు ఆర్టిసి లో ఉద్యోగం చేసి పదవీ విరమణ చేసిన సందర్బంగా ఆదివారం పామర్రు లో మానవత సంస్థ ఆధ్వర్యంలో సత్కార సభ ఏర్పాటు చేసారు. ఇటు ఉద్యోగవిధుల్లో అటు సామజిక సేవల్లో అల్లాడ సేవలు ను కొనియాడి మానవత ప్రతినిధులు సోమశేఖర్– సీత దంపతులు ను సన్మానించారు. పామర్రు మానవత కార్యదర్శి పామర్తి వెంకట నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో కన్వీనర్ ఎన్ త్రివిక్రమరావు, ఉయ్యూరు చైర్మన్ తిరుమల శెట్టి శ్రీనివాసు, డైరెక్టర్ లు సోమవరపు రామారావు, తుంగల వేణు, కొల్లా శ్రీనివాసరావు, మండపాక సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ డిల్లీరావు

### ఈసీఐ నిబంధనల మేరకు ఓట్ల లెక్కింపునకు పూర్తిస్థాయిలో సిద్ధం

విజయవాడ, జూన్ 2, మేజర్ న్యూస్: విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గంతో పాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి జూన్ 4న చేపట్టనున్న ఓట్ల లెక్కింపునకు ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు.. జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, డీఆర్వో వి.శ్రీనివాసరావు తదితరులతో కలిసి ఆదివారం సందర్శించారు. ఇబ్రహీంపట్నం, జూపూడిలోని నోవా, నిమ్రా కళాశాలల్లో కౌంటింగ్ ప్రక్రియ చేపట్టేందుకు చేసిన ఏర్పాట్లను నిశితంగా పరిశీలించారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద చేసిన మూడంచెల భద్రతా ఏర్పాట్లతో పాటు ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించేందుకు కౌంటింగ్ గదుల్లో చేపట్టిన చర్యలను సమీక్షించారు. కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు తదితరులతో పాటు ఇతర సహాయ, భద్రతా సిబ్బంది కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొననున్న నేపథ్యంలో ప్రణాళిక ప్రకారం పార్కింగ్, భద్రత, సెల్‌ఫోన్ కలెక్షన్ల పాయింట్లు, సీసీ కెమెరాల నిఘా తదితరాలకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్‌ల లెక్కింపునకు సంబంధించి స్క్రుటినీ, లెక్కింపునకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని.. సూక్ష్మ పరిశీలన, సీసీ కెమెరాల నిఘా మధ్య ప్రక్రియను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎక్కడా ఎలాంటి గందరగోళానికి తావులేకుండా సరైన విధంగా బ్యారికేడింగ్ చేయడంతో పాటు సూచిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మీడియా కేంద్రం ద్వారా రౌండ్ల వారీగా ఫలితాల వెల్లడికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. హైస్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యంతో పాటు కంప్యూటర్లు, ప్రింటర్లు తదితరాలు మీడియా సెంటర్‌లో అందుబాటులో ఉంటాయన్నారు. అభ్యర్థులు, ఎలక్షన్ ఏజెంట్లు, కౌంటింగ్ ఏజెంట్లకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. అల్పాహారం, భోజనం, తాగునీరు, మరుగుదొడ్లు వంటి ఏర్పాట్లు ఉంటాయన్నారు. సమష్టి కృషితో జిల్లాలో పోలింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించిన నేపథ్యంలో అదే స్ఫూర్తితో కీలక ౖమైన కౌంటింగ్ ప్రక్రియను సజా వుగా నిర్వహించేందుకు తీసుకో వాల్సిన జాగ్రత్తలపై ఇప్పటికే రౌండ్ల వారీగా అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. కలెక్టర్ వెంట పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి కె.శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో సీహెచ్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.












## ఘనంగా గోపు పూర్ణ జన్మదిన వేడుకలు

నందిగామ, జూన్ 2, మేజర్ న్యూస్: నందిగామ పట్టణ మున్సిపల్ మాజీ కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ టిడిపి నాయకులు, ప్రముఖ వ్యాపారస్తులు గోపు పూర్ణ చంద్ర రావు రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మిత్ర బృందం ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఏచూరి రామకృష్ణ, టిడిపి నాయకులు మండవ పిచ్చయ్య, పంగా సతీష్, సముద్రాల మధు, ఈదిరా నాగేశ్వరరావు, మక్కాపటి నరసింహారావు నరసరావు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యఖర్చులకు స్నేహితుల సాయం

చల్లపల్లి,మేజర్ న్యూస్ జూన్ 2 :అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితునికి పూర్వ విద్యార్థులు అండగా నిలిచి తమవంతు చేయూతనందించారు. స్థానిక ఇస్లాం నగర్ ప్రాంతానికి చెందిన ప్రవేటు డ్రైవర్ అబ్దుల్ జబ్బార్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తెలుసుకున్నారు. చల్లపల్లి రాజా కళాశాలలో 10వ తరగతి చదువుకున్న (1981–82 బ్యాచ్) స్నేహితులు అందరూ కలిసి రూ.60వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం జబ్బార్కు అందచేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గువ్వాబత్తిన నాగేశ్వరరావు, మేకా శివనాగేశ్వరరావు, రావి రవి, వక్కలగడ్డ శివప్రసాద్, కాకర్ల శ్రీను, మోతుకూరి ఏడుకొండలు, పాగోలు ఫణి తదితరులు పాల్గొన్నారు.



# ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎవరైనా గందరగోళం సృష్టిస్తే చట్టపరమైన చర్యలు

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : ఈ నెల 4వ తేదీన కృష్ణ విశ్వవిద్యాలయంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎవరైనా సరే గందరగోళం సృష్టిస్తే తక్షణమే బయటకు పంపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. ఆదివారం మధ్యాహ్నం జిల్లా ఎన్నికల అధికారి జిల్లా పోలీస్ అధికారి అద్నాన్ నయీమ్ అస్మితో కలిసి నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో రిటర్నింగ్ అధికారులు, డిఎస్పీలతో ఓట్ల లెక్కింపు, శాంతి భద్రతల పర్యవేక్షణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రశాంతంగా సజావుగా నిర్వహించాలని ఎవరైనా సరే ఎంతటి వారైనా సరే కౌంటింగ్ హాల్లో ఎటువంటి ఇబ్బంది, ఉపద్రవాలు కలిగించిన ఎట్టి పరిస్థితులలో వారిని ఉపేక్షించకుండా అక్కడి నుండి బయటకు తక్షణమే పంపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కౌంటింగ్ హాల్లోకి ఎట్టి పరిస్థితులలో సెల్ ఫోన్లు అనుమతించకుండా సరైన పర్యవేక్షణ ఉండాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ హింసకు తావు లేకుండా కఠినంగా నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా లూజ్ పెట్రోలు, డీజిల్, బాణాసంచా విక్రయించకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు.



పార్టీ కార్యాలయాలు, పోటీ చేస్తున్న అభ్యర్థుల నివాసాలు వారి అనుచరుల ప్రముఖుల నివాసాల వద్ద ఇతర చోట్ల విజయోత్సవాలు, ఊరేగింపులు నిర్వహించకుండా కట్టుదిట్టమైన గట్టి నిఘా ఉంచాలన్నారు. ఈనెల 3,4 తేదీలు చాలా క్లిష్టమైన రోజులని శాంతి భద్రతలను కాపాడుటకు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. కౌంటింగ్ హాల్లో ఏ మూల ఏ సంఘటన జరిగినా నమోదయ్యే విధంగా సీసీటీవీలను అమర్చాలన్నారు. జిల్లా పోలీసు అధికారి మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఏ చర్యనైన తక్షణమే స్పందించి నియంత్రించాలని సూచించారు. ఈనెల 3వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 5వ తేదీ ఉదయం 9 గంటల వరకు సెక్షన్ 144, సెక్షన్ 30 అమలులో ఉంటాయని వాటిని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద గాని ఇతర ప్రదేశాల వద్ద గాని ఎలాంటి గొడవలు, అల్లర్లు జరగకుండా శాంతి భద్రతలను పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ గన్నవరం రిటర్నింగ్ అధికారి గీతాంజలి శర్మ, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, మచిలీపట్నం, పెడన, అవనిగడ్డ, పెనమలూరు, గుడివాడ, పామర్రు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ఎం వాణి, పి వెంకటరమణ, జి బాలసుబ్రమణ్యం, డి రాజు, పి పద్మావతి, శ్రీదేవి డిఎస్పీలు సుభాని, నాగరాజు, రమేష్ బాబు, శ్రీకాంత్, జయ సూర్య, మురళీధర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# పుట్టిన గ్రామంలో సేవలు అభినందనీయం-కాగిత కృష్ణప్రసాద్

### కొత్తమాజేరులో కాగిత వారి ఉచిత మెగా వైద్యశిబిరం

చల్లపల్లి, మేజర్ న్యూస్ జూన్ 2 : పుట్టిన గ్రామాన్ని మరిచిపోకుండా గ్రామానికి వచ్చి వైద్యసేవలు అందించటం అభినందనీయమని పెడన నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి, కూటమి అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. డాక్టర్ కాగిత లక్ష్మీ నరేంద్ర ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొత్తమాజేరు



గ్రామంలో ఆదివారం కాగిత వారి ఉచిత మెగా వైద్యశిబిరం జరిగింది. శిబిరాన్ని సందర్శించిన కృష్ణప్రసాద్ వైద్యులను అభినందించారు. చాలామంది ఉన్నత చదువులను చదువుకుని దేశ విదేశాలకు వెళ్లిపోతారనీ, స్వగ్రామాలవైపు తిరిగి చూడరనీ, కాగిత కుటుంబీకులు సేవాభావంతో పుట్టిన ఊరిలో ప్రజలకు సేవచేయాలనే భావనతో వైద్యశిబిరం నిర్వహించటం సంతోషమన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు.

ప్రముఖ గుండె వైద్యనిపుణులు డాక్టర్ కాగిత కృష్ణచంద్, డాక్టర్ పోసిన మాధురి, డాక్టర్ కాగిత రాకేష్, డాక్టర్ పరసా లక్ష్మీభావన, డాక్టర్ పల్లెం చక్రధర్, డాక్టర్ కాగిత మెహన్ కిరణ్, డాక్టర్ పడమటి పావని, డాక్టర్ కాగిత మధుకృష్ణ, డాక్టర్ పరసా శారదా విష్ణుప్రియ, డాక్టర్ కాగిత విఎస్. శశాంక్, డాక్టర్ పలగాని చరిత్తు వైద్యసేవలందించారు. శిబిరానికి విశేష స్పందన లభించగా, సుమారు 300 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కాగిత నరేంద్రబాబు మాట్లాడుతూ, మూలాలు మరిచిపోకుండా తాత ముత్తాలను గుర్తుచేసుకుంటూ స్వగ్రామంలో ప్రజలకు సేవలందించాలని కాగిత కుటుంబీకులైన వైద్యులంతా శిబిరం నిర్వహించినట్లు తెలిపారు.

డాక్టర్ కాగిత నరేంద్రబాబు, కాగిత రామమోహనరావుల పర్యవేక్షణలో జరిగిన వైద్యశిబిరంలో మాజీ పీపీ పరసా మధుసూధనరావు, పోసిన చెంచురామారావు, చిన్నాపురం సర్పంచ్ కాగిత గోపాలరావు, మాజీ ఎంపీపీ తిరుమలశెట్టి రామారావు, టీడీపీ నేత బొర్రా అగ్గిరాముడు, జెనిక్స్ బయోటెక్ జీఎం కాగిత రాజేశ్వరరావు, జె మిత్రా సేల్స్ మేనేజర్ కాగిత నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ శ్రేణులకు అండగా ఉండాల్సిన బాధ్యత టిడిపి లీగల్ సెల్ సభ్యులది

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : జూన్ 4 ఎన్నికల కౌంటింగ్ రోజున పార్టీ శ్రేణులకు అండగా ఉండాల్సిన బాధ్యత టిడిపి లీగల్ సెల్ సభ్యులందరిది. జూన్ 4వ తేదీన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎన్డీఏ కూటమి శ్రేణులందరికీ తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ సభ్యులు అండగా ఉండాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడు, పోసాని వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం మంగళగిరి జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి, పుప్పాల ప్రసాద్, తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు, మాదివాడ వెంకట నరసింహారావు, ఉపాధ్యక్షుడు, అద్దేపల్లి నిరంజన్ రావు, లీగల్ సెల్ నాయకుడు, తిరు మా ని కృష్ణ తేజ, తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ తదితరులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడు, పోసాని వెంకటేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలుసుకుని ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో పార్టీ తరపున ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు, నాయకులు, కార్యకర్తలకు ఏ విధంగా అండగా నిలబడి ఎన్నికలలో ఎన్డీఏ కూటమి విజయం కోసం కృష్ణా జిల్లాలో కృషి చేశారో తెలిపి, పోసాని వెంకటేశ్వరరావును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి, పుప్పాల ప్రసాద్, తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు, మాదివాడ వెంకట నరసింహారావు మాట్లాడుతూ జూన్ 4వ తేదీన జరిగే ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో భాగంగా ఎన్డీఏ కూటమి అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా న్యాయపరంగా ఎదుర్కొనేందుకు జిల్లా లీగల్ సెల్ సభ్యులందరూ కీలక పాత్ర పోషించాలి అని రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడు, పోసాని వెంకటేశ్వరరావు తెలిపారు అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో కృష్ణాజిల్లా లీగల్ సెల్ తరపున న్యాయపరంగా ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలకు కృష్ణా జిల్లాలో అండగా నిలబడినందుకు కృష్ణాజిల్లా లీగల్ సెల్ సభ్యులకు పోసాని వెంకటేశ్వరరావు ధన్యవాదములు తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి లీగల్ సెల్ సభ్యుడికి పార్టీ తగిన గుర్తింపు ఇచ్చే విధంగా కృషి చేస్తామని పోసాని వెంకటేశ్వరరావు తెలిపారు అన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే లీగల్ సెల్ ను మరింత పటిష్టం చేస్తామని అన్నారు.

# బర్రె శంకరరావుకు ఘన సన్మానం

కంచికచర్ల జూన్ 2 మేజర్ న్యూస్: పునీత్ విన్సెంట్ డే పాల్ సొసైటీ కంచికచర్ల ఏరియా వైస్ ప్రెసిడెంట్ గా నియమితులైన బర్రె శంకరరావును విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ పేరం దత్తు ఆధ్వర్యంలో సొసైటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. నేషనల్ కమిటీ సభ్యులు, సెంట్రల్ సిసి విజయవాడ ఏరియా కౌన్సిల్ సభ్యులు అందరు కలసి ఏకగ్రీవంగా శంకర్రావును కంచికచర్ల ఏరియా కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ గా ఇటీవల ఎన్నుకొన్న సంగతి విధితమే. స్థానిక ఆర్.సి.యం చర్చిలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో శంకరరావును సొసైటీ సభ్యులు, విచారణ కర్తలు, కన్య స్త్రీలు, సంఘ పెద్దలు, గ్లోరీ యూత్ యువతి యువకులు, సంఘస్తులు, ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ పేరం దత్తు మాట్లాడుతూ పునీత్ విన్సెంట్ డే పాల్ సొసైటీ కంచికచర్ల అధ్యక్షులుగా ఉన్న శంకర్రావును ఏరియా ఉపాధ్యక్షులుగా నియమించటం ఆయన కార్యదక్షతకు, సొసైటీని ప్రజలకు చేరువుగా తీసుకువెళ్లేందుకు చేసిన కృషికి నిదర్శనం అన్నారు.

# ఆంజనేయస్వామికి మండలి ప్రత్యేక పూజలు

చల్లపల్లిమేజర్ న్యూస్ , జూన్ 2 : చల్లపల్లి నారాయణరావు నగర్ లోని శ్రీఆంజనేయస్వామి వారి ఆలయంలో శ్రీహనుమత్ జయంతి మహోత్సవాలు ఘనంగా జరుగుతుండగా మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆదివారం ఆలయాన్ని సందర్శించి ఆంజనేయునికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు అనగాని నాగేశ్వరరావు సోదరులు బుద్ధప్రసాద్కు కండువా కప్పి ఘన స్వాగతం పలికారు. పూజల అనంతరం అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, టీడీపీ నేతలు రావి చిట్టిబాబు, మోర్ల శివ, షేక్ నబీఘోరి తదితరులు పాల్గొన్నారు.



# కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేలా చూడడం ప్రతి ఒక్కరి బాధ్యత

### కొనకళ్ల నారాయణరావు



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా జూన్ 4వ తారీఖున జరగనున్న ఎన్నికల కౌంటింగ్ రోజున ప్రశాం తంగా జరిగేలా చూడాలని అందు కోసం అందరూ ప్రతి ఒక్కరు సహక రించాలని కొనకళ్ల నారాయణరావు కోరారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ నాయకులంతా సంయ మనం పాటించి కౌంటింగ్ జరిగే విధంగా పద్ధతిగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి దివ్య కళ్యాణం

నందిగామ, జూన్ 2, మేజర్ న్యూస్: పట్టణం రథం బజార్లో వేంచేసి ఉన్న శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయంలో హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఆలయ అర్చక స్వాములు రత్నమాచార్యులు ఆదోక్షజ చార్యులు ఆధ్వర్యంలో వైఖానస సాంప్రదాయ పద్ధతిలో శ్రీ దాసాంజ నేయ స్వామి వారికి తమలపాకుల అరటిపండ్ల అష్టోత్తర సహస్రనామం పూజలు లక్షమల్లలార్చన పూజలు అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ సూచన ఆంజనేయ స్వామి దివ్య కళ్యాణం కన్నుల పండుగలా నిర్వహించారు.

ఫోటోరైటప్: 2ఎంటిఎం2

# దాడులకు పాల్పడితే తీవ్ర పరిణామాలు తప్పవు

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : ఇటీవల వైసిపి దుండగులు రాజకీయ కక్షలతో 8వ డివిజన్ జనసేన నాయకులు కర్రి మహేష్ కారును తగలబెట్టడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి కాలి బూడిదైన కారును పరిశీలించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పి రాబోయే రోజుల్లో దాడికి పాల్పడిన వారిపై తీవ్ర చర్యలు ఉంటాయని తెలియజేసిన తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర, జనసేన ఇన్చార్జ్ బండి రామకృష్ణ. తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలపై దాడులు తెగబడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కొల్లు రవీంద్ర హెచ్చరించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, పిప్పళ్ళ వెంకన్న, మాదివాడ రాము, ముంతా రవీంద్ర, కొట్టే వెంకటరావు, సలీం, తదితరులు పాల్గొన్నారు.



# యోగ తో సంపూర్ణ ఆరోగ్యం

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : యోగ తో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని మచిలీపట్నం సిఐ సతీష్, మునిసిపల్ కమిషనర్ బాపిరాజు అన్నారు. ఆంధ్రప్రదేశ్ యోగ సభ ఆధ్వర్యంలో ఆదివారం యోగ ప్రాముఖ్యతను తెలిపేందుకు నగరంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని బాపిరాజు, సతీష్ లు ఆకుపచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమీషనర్ బాపిరాజు మాట్లాడుతూ జూన్ 21న అంతర్జాతీయ యోగ దినోత్సవం నిర్వహిస్తారని ఈ సందర్భంగా పలువురు యోగ సాధకులు యోగ యొక్క ప్రాముఖ్యత ను చాటి చెప్పడం అభినందనీయం అన్నారు. చిలకలపూడి సిఐ సతీష్ మాట్లాడుతూ మచిలీపట్నం లో ఐదు కేంద్రాల్లో ప్రతి రోజూ యోగ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ యోగ సభ ప్రతినిధులు కృష్ణ, ఘంటసాల గురునాథ్ బాబు ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం లో మద్దాల చింతయ్య,ఆర్డీ ప్రసాద్, ముదిగొండ శాస్త్రి, రమేష్, తలశిల దామోదర్, తదితరులు ప్రసంగించారు.

